# మత్తుకు దూరంగా ఉండండి .. కుటుంబాలను చక్కదిద్దుకోండి

- వాహనదారులకు చుంచుపల్లి పోలీసులు అవగాహన




**చుంచుపల్లి ఏప్రిల్ 15 ప్రజాజ్యోతి:** రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్ ఆదేశాల మేరకు బుధవారం చుంచుపల్లి పోలీసులు హౌసింగ్ బోర్డ్ వద్ద వాహనదారులకు అవగాహన

మిగతా 2 లో...


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం





భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం | 16 | ఏప్రిల్ | 2025 ◆ పేజీలు : 8




2 లో..



- 13 దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోకి సింగరేణి
- గనిని లాంఛనంగా ప్రారంభించనున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి
- ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం గల అతి పెద్ద గని
- గని జీవితకాలం 38 ఏళ్ళు
- సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ వెల్లడి

# నేడే ఒడిశాలో సింగరేణి నైనీ బొగ్గు బ్లాక్ ప్రారంభం

## రజతోత్సవ సభకు గులాబీ శ్రేణులు కదం తొక్కాలి

- ఎంపి (రాజ్యసభ) వద్దిరాజు రవిచంద్ర
- మాజీ ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావులు



**ఇల్లందు, ఏప్రిల్ 15, ప్రజాజ్యోతి:** భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభకు నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ శ్రేణులు కదం తొక్కి విజయవంతం చేయాలని ఎంపి (రాజ్యసభ) వద్దిరాజు రవిచంద్ర, మాజీ ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావులు పిలుపునిచ్చారు. మంగళవారం ఐత ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ నియోజకవర్గ సన్నాహక సమావేశాన్ని

మిగతా 2 లో...

## చలివేంద్రం వేసవిలో ప్రజలకు ఎంతో ఉపయోగకరం..

- విద్యుత్ శాఖ ఎస్సీ మహేందర్



**టేకులపల్లి, ఏప్రిల్ 15, ప్రజాజ్యోతి :** వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరమని, అన్నదానం తర్వాత జలదానం అనేది గొప్ప కార్యమని విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ మహేందర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం పిండిపోలు రామయ్య సేవా సంస్థ ఆధ్వర్యంలో టేకులపల్లి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం సీజనల్ గా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. డీఈ రంగస్వామి మాట్లాడుతూ తన తండ్రి చూపిన బాటలో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తుండడం ఆదర్శనీయమన్నారు. పిండిపోలు రామయ్య సేవా సంస్థ గౌరవ అధ్యక్షుడు , బొమ్మనపల్లి సబ్ స్టేషన్ ఏ ఈ పిండిపోలు బుజ్జి కన్నయ్య మాట్లాడుతూ తన తండ్రి ఒక స్వతంత్ర సమరయోధుడు , రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడని తెలిపారు. తన తండ్రికి ఇచ్చిన మాట ప్రకారం గత 25 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీ ఈ హేమ చంద్రబాబు, బొమ్మనపల్లి సబ్ స్టేషన్ సిబ్బంది దేవ్ సింగ్, నాగుల్ మీరా , చరణ్ , షకీల్ , వసీం , యాకూబ్ , ప్రవర్తన కుమార్ , లచ్చు, శ్రీనివాసాచారి , గ్రామస్తులు శ్రీను , పూల్ సింగ్ , సురేష్ , రాము , వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఒడిశాలో సింగరేణి నైనీ బొగ్గు బ్లాక్ ప్రారంభం




**ఇల్లందు, ఏప్రిల్ 15, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ తన 13 దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో బొగ్గు తవ్వకాన్ని ప్రారంభించనుంది. ఒడిశా రాష్ట్రంలోని అంగూల్ జిల్లాలో సింగరేణి సంస్థకు కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్ ను నేడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వర్చువల్ గా ప్రారంభించనున్నట్లు మంగళవారం సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై బొగ్గు గనులు నిర్వహిస్తున్న సింగరేణి ఇప్పుడు నైనీ బొగ్గు బ్లాక్ ద్వారా ఇతర రాష్ట్రాల్లోకి అడుగు పెట్టడాన్ని ఒక చరిత్రాత్మక ఘట్టంగా పేర్కొన్నారు. 2016 మే నెలలో ఈ గనిని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ సింగరేణికి కేటాయించినప్పటికీ, అన్ని రకాల అనుమతులు సాధించి, గనిలో తవ్వకం ప్రారంభించడానికి 9 ఏళ్ల సుదీర్ఘ కాలం నిరీక్షించాల్సి వచ్చిందన్నారు. చివరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవ చూపుతూ అప్పటి కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, ప్రస్తుత బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని కలిసి విజ్ఞప్తులు చేశారని పేర్కొన్నారు. అదేవిదంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఒడిశా రాష్ట్రంలో ప్రత్యేకంగా పర్యటించి ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి, సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరిపి గని ప్రారంభానికి మార్గం సుగమం చేశారని తెలిపారు. దీంతో చివరికి సింగరేణీయుల చిరకాల స్వప్నం సాకారమైందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ వల్ల సింగరేణికి అతిపెద్ద బొగ్గు బ్లాక్ లభించిందని, తద్వారా వార్షిక అధికోత్పత్తి సాధనకు మార్గం సుగమమై సంస్థ ఆర్థిక పటిష్టతకు దోహదపడనుందన్నారు.

ఈ నైనీ బొగ్గు గనిలో 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు తవ్వి తీయటానికి అవకాశం ఉందని, ఈ గనిలో ఉత్పత్తి పూర్తిస్థాయికి చేరుకుంటే ఏడాదికి 10 మిలియన్ టన్నులు అనగా కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుందని పేర్కొన్నారు. సింగరేణిలో ప్రస్తుతం ఉన్న 17 ఓపెన్ కాస్ట్ గనుల కన్నా ఇదే అతి పెద్ద గని కానున్నదని తెలిపారు. ఏడాదికి కోటి టన్నుల చొప్పున 38 సంవత్సరాల పాటు ఈ గని నుండి బొగ్గు తవ్వి తీయడం సాధ్యమవుతుందన్నారు.

తెలంగాణలో ప్రస్తుతం గల సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో ఒక టన్ను బొగ్గు తవ్వి తీయడానికి సగటున 12 టన్నుల ఓవర్ బర్డెన్ (పై మన్ను) తొలగిస్తుండగా ఈ గనిలో మాత్రం ఒక టన్ను బొగ్గుకు కేవలం రెండున్నర క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తీస్తే సరిపోతుందని, ఈ గని సింగరేణికి లాభదాయకమైనదేనని పేర్కొన్నారు. ఈ గనిలో మేలైన జీ – 10 రకం నాణ్యమైన బొగ్గు లభిస్తుందని, ఈ గనిలో ఓవర్ బర్డెన్ తొలగించడానికి, బొగ్గు తవ్వకానికి, బొగ్గు రవాణాకు సంబంధించి ఇప్పటికే కాంట్రాక్ట్ లను అప్పగించడం జరిగిందని తెలిపారు.

ఇక్కడ ఉత్పత్తి చేసే బొగ్గును ప్రస్తుతం రోడ్డు మార్గం ద్వారా సమీపంలోని జరపడ రైల్వేసైడింగ్ కు రవాణా చేసి, అక్కడి నుండి వినియోగదారులకు సరఫరా చేయనున్నామన్నారు. ఈ ప్రాంతంలో గల ఇతర బొగ్గు కంపెనీలతో కలిసి ఒక ప్రత్యేక 60 కిలోమీటర్ల రైలు మార్గాన్ని నిర్మించడం కోసం కూడా ప్రయత్నాలు ప్రారంభించారని, మరో మూడేళ్లలో ఇది కార్యరూపం దాల్చే అవకాశం ఉందన్నారు. నైనీ బొగ్గు బ్లాకు కోసం మొత్తం 2255 ఎకరాల భూమి సేకరించారని, దీనిలో 1935 ఎకరాల అటవీ భూమి, 320 ఎకరాల ప్రభుత్వ, ప్రైవేట్ భూమి ఉందన్నారు.

## బెంచ్ ప్రెస్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన డివి. శంకర్ రావు

- అభినందించిన భద్రాచలం ఎమ్మెల్యే



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 15, ప్రజాజ్యోతి :** ఉమ్మడి ఖమ్మం జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మాస్టర్ టీం ను సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు కైవసం చేసుకొన్నారు. దీనిలో భాగంగా భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో కోచ్ జివి రామిరెడ్డి దగ్గర శిక్షణ తీసుకున్న 72 సంవత్సరాల డీవి శంకర్రావు గుండెకు బైపాస్ సర్జరీ చేయించుకుని కూడా వైద్యుల పర్యవేక్షణ లో మాస్టర్ 4 విభాగంలో 83 కేటగిరీలో 60 కేజీల బరువెత్తి బంగారు పతకం సాధించిన డివి. శంకర్ రావుకు భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ భద్రాచలం శాసనసభ పరిధిలోకి వచ్చే ప్రజలు అందరూ బైపాస్ సర్జరీ అయినా కానీ గోల్డ్ మెడల్ సాధించిన డివి. శంకర్ రావు ని ఆదర్శంగా తీసుకుని, తమకు అనారోగ్య సమస్యలు వున్నాయి అని చెప్పి వైద్యుల పర్యవేక్షణ లో రోజూ చేసే వ్యాయామానికి దూరంగా ఉండి మరింత అనారోగ్యం కు గురికావొద్దని తెలిపారు. బైపాస్ చేయించుకున్న వ్యక్తితో గోల్డ్ మెడల్ సాధించటంలో శిక్షణ ఇచ్చిన జిమ్ కోచ్ జివి రామిరెడ్డిని, అసోసియేషన్ సభ్యులను అభినందించారు . ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డా. శివరామకృష్ణ ప్రసాద్, ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ మోడెం వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు ఏక రూప దుస్తుల క్లాత్ పంపిణీ

- కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఏ వెంకటేశ్వరరావు





**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 15, ప్రజా జ్యోతి :** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఏ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను తెలియజేస్తూ, ఆయా పాఠశాల లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కార్యచరణను రూపొందించారు . పాఠశాలలో హాజరు శాతాన్ని పెంచాలి అని తెలియజేశారు. పాఠశాలలో పర్యావరణ క్లబ్బును ఏర్పాటు చేయాల. విత్తనాలను సేకరించాలని మండల విద్యా శాఖ అధికారి తెలియజేశారు .కమ్యూనిటీ కోఆర్డినేటర్ జ్యోతి ఏకరూప దుస్తులను ఎలా కుట్టాలో టైలర్లకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు సంబంధించిన వస్త్రాలను టైలర్ లకు అందజేశారు . ఈ కార్యక్రమంలో మండల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, టైలర్లు పాల్గొన్నారు.

## నర్సింగ్ వృత్తి బాధ్యతతో నిర్వహించాలి

- జిల్లా వైద్యశాఖ అధికార ఎల్.భాస్కర్



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి) :** భద్రాచలంలోని మారుతి నర్సింగ్ కళాశాలలో జరిగిన థ్యాంక్స్ గివింగ్ ఫేర్వెల్ కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ ఎల్. భాస్కర్ మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైందని, అంకిత భావం, బాధ్యతతో నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలో అపారమైన ఉద్యోగావకాశాలు ఉన్నాయని, నైపుణ్యత పెంచుకుని విదేశాలకు వెళ్ళుటకు నర్సింగ్ విద్యార్థినులు చొరవ చూపాలని ఆయన తెలియజేశారు. క్యాంపస్ సెలక్షన్స్కు 45 మంది విద్యార్థులు ఎంపికైనారు.ఈ సందర్భంగా మారుతి నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు మాట్లాతూ బిఎస్సీ(నర్సింగ్) కోర్సు పూర్తి చేసిన వెంటనే విద్యార్థులకు క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించి, 45 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని, కిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్ నందు 22 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనారు. మరియు భాస్కర మెడికల్ హాస్పిటల్ హైదరాబాద్లో 23 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపినారు.అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన నర్సింగ్ విద్యార్థినులు మాట్లాడుతూ మేము మారుమూల గిరిజన ప్రాంతంలోని అతి నిరుపేద కుటుంబాల నుండి వచ్చి నర్సింగ్ విద్యను అభ్యసించి ఉద్యోగాలు పొందడం ఆనందంగా ఉందని, ఈ అవకాశం కల్పించిన మారుతి నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ డాఎస్.ఎల్.కాంతారావుకి, కళాశాల యాజమాన్యానికి, కిమ్స్ హాస్పిటల్, భాస్కర హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్. ఎల్. కాంతారావు, డాక్టర్ బి.సుబ్బరాజు, ఎస్ఎన్వి రామారావు, డాక్టర్ యం.వి. కోటిరెడ్డి, డాక్టర్ పుల్లయ్య, డాక్టర్ చైతన్య,సంతోష్, పి. రాజశేఖర్, రాజు, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్తుకు దూరంగా ఉండండి .. కుటుంబాలను చక్కదిద్దుకోండి

(మొదటి పేజీ తరువాయి... )

సదస్సును ఏర్పాటు చేశారు. ఎస్సై రవికుమార్, లక్ష్మణ్ లు మాట్లాడుతూ ఎక్కువగా యువత మత్తుకు బానిసై రోడ్లపై విచక్షణ రహితంగా వాహనాలు నడుపుతూ ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని, ప్రాణానికి హానికర మైన మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, దీంతో పాటు రోడ్డు భద్రత నియమాలని పాటించి, పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు . మద్యం సేవించి వాహనాలు నడపరాదని. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో చక్రధర్, రవి ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు గులాబీ శ్రేణులు కదం తొక్కాలి

(మొదటి పేజీ తరువాయి... )

మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ లో ఈనెల 27న నిర్వహించ తలపెట్టిన పార్టీ 25వ ఆవిర్భావ వేడుకలు అంబురానంటరనున్నాయని ఈ వేడుకల్లో తెలంగాణ ప్రజానీకం పాల్గొనాలన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన పేరుతో ప్రజలను వంచిస్తూ చేతకాని పాలన చేస్తున్నారని ప్రజలు విస్తుపోయారని రజతోత్సవ సభలో కెసిఆర్ ప్రసంగాన్ని వినేందుకు ప్రజలు వేచి చూస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి మండలం నుంచి 500 మంది సభకు తరలివచ్చేలా నాయకులు కృషిచేయాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టిన తలోగ్గేది లేదని భవిష్యత్తు బారాసదే అని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ శ్రేణులను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిని రెడ్ బుక్ లో రాస్తున్నట్లు, వచ్చే బిఆర్ఎస్ ప్రభుత్వంలో సరైన గుణపాఠం చెప్పడం జరుగుతుందన్నారు. గులాబీ జెండా రాష్ట్ర ప్రజల అండా అని, కేసిఆర్ శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. కాంగ్రెస్ కు ఓట్లు వేసి తప్పు చేశామని ప్రజలు ఆలోచిస్తున్నారని తెలిపారు.కెసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నసమయంలో ప్రతి నియోజకవర్గంలోని గ్రామానికి, గల్లికి సిసి రోడ్లు వేయడం జరిగిందని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలిపారన్నారు. ముందుగా జగదాంబ సెంటర్ లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పలు వార్డులలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిం చారు. అనంతరం రజతోత్సవ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు దిండిగాల రాజేందర్, మహబూబాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు సంజీవ్ నాయక్, నాయకులు లక్కినేని సురేందర్, పరుచూరి వెంకటేశ్వర్లు, ఎస్. రంగనాథ్, సిలివేరు సత్యనారాయణ, శీలం రమేష్, బొమ్మెర వరప్రసాద్, ఖమ్మంపాటి రేణుక, జెకె శ్రీను, నెమలి ధనలక్ష్మి, దేవీలాల్ నాయక్, దాస్యం ప్రమోద్, చీమల సుజాత, కటకం పద్మావతి, గంగుల సత్యనారాయణ, జాఫర్ హుస్సేన్, అబ్దుల్ నభి, కృష్ణారెడ్డి, గిన్నారపు రాజేష్, ఘాజీ, రబ్బు, చిదంబరం, అచ్చయ్య, రాధాకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేత

- **ఏరియా జిఎం వీసం. కృష్ణయ్య**



**ఇల్లందు, ఏప్రిల్ 15, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా నుండి కారుణ్య నియామకాల్లో భాగంగా మెడికల్ అన్ఫిట్ అయిన కార్మికుల వారసుడికి మంగళవారం ఏరియా జిఎం వీసం. కృష్ణయ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ సింగరేణిలో ఉద్యోగం రావడం అదృష్టంగా భావించాలని బాధ్యతగా పనిచేయాలని, అలాగే భూగర్భ గనుల్లో పనిచేస్తే నైపుణ్యత పెరుగు తుందన్నారు. పని ప్రదేశంలో ఎల్లప్పుడూ రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని, సంబంధిత అధికారులు తెలిపిన రక్షణ సూత్రాలు నిత్యం పాటిస్తూ సంస్థ పురోగోభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఉద్యోగంలో చేరిన యువత ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పనిలో నైపుణ్యాన్ని మెరుగుపర్చుకొని ఉన్నత స్థనాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సింగరేణిలో ఉద్యోగాలు వారసత్వంగా అందించిన తల్లిదండ్రులు, కుటుంబాన్ని పోషించాలన్నారు. రామగుండం-1 ఏరియా భూగర్భ గనిలో పని చేయుటకు నియామక ఉత్తర్వులు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) జివి. మోహన్ రావు, సీనియర్ పర్సనల్ అధికారి కె. సాయిస్వరూప్, ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, నాయకుడు యాదగిరి, గుర్తింపు సంఘ నాయకుడు యన్. లచ్చిరాం, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# డీఎస్సీ 2018 ఉపాధ్యాయులకు రెన్యుమరేషన్ చెల్లించాలి

- **టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు**

**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి) :** ఫిబ్రవరి 2025 నెలలో కాంట్రాక్టు ప్రాతిపదికన నియమింపబడిన డీఎస్సీ 2008 సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ మోడ్ లో ట్రెజరీ సైట్ లో ఉపాధ్యాయుడి పేరు, ఆధార్ నెంబర్, బ్యాంక్ అకౌంట్ నెంబర్ తో అనుసంధానం చేసి డ్రాయింగ్ ఆఫీసర్లు వారికి రెన్యుమరేషన్ చెల్లింపబడునట్లు చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు సంబంధిత డ్రాయింగ్ అధికారులకు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో బుటారి రాజు మాట్లాడుతూ టీపీటీఎఫ్ ప్రాతినిధ్యం వలన రాష్ట్ర విద్యాశాఖ, ట్రెజరీ అధికారులు కాంట్రాక్టు ఉపాధ్యా యుల రెన్యుమరేషన్ చెల్లింపును ట్రెజరీ సైట్ లో ఎనేబుల్ చేయడం జరిగిందని, ట్రెజరీ ఫార్మ్ 58 లో బిల్ చేయాలని తెలిపారు.ప్రస్తుత పాలకులు ఎన్నికల సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ లను అమలుపరచ కపోవడం, సమస్యల పరిష్కారము నకు ఉద్దేశించబడిన మంత్రివర్గ ఉప సంఘం తన విధులను విస్మరించడం, గత ప్రభుత్వం విధానాలను విమర్శిస్తూ కాలయాపన చేయడం లాంటి చర్యల మూలంగా రాష్ట్రంలోని అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి ప్రకటించుకున్న పోరాట కార్య క్రమాలను విజయవంతం చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ప్రభుత్వంలో భాగంగా ఉన్న ఉద్యోగులను ఆర్థికంగా కృంగదీస్తున్నారని, భవిష్యత్తు అవసరాలకొరకు తాము పొదుపు చేసుకొని దాచుకున్న సొమ్మును కూడా




సకాలంలో చెల్లించకపోవడం ప్రభు త్వ దివాలాకోరు తనానికి నిదర్శనమని అన్నారు. అదే విధంగా గిరిజన సంక్షేమ విద్యారంగం ఉపాధ్యా యుల సమస్యలపై కూడా కార్యచరణ రూపొందించు కొని పోరాటాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉండా లని ఉపాధ్యాయులను కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ దర్శిని సంపాదకవర్గ సభ్యులు మునిగడప రామాచారి, రాష్ట్ర కౌన్సిలర్ కెచ్చల మాధవరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పోలేబోయిన గంగరాజు, సనప కృష్ణబాబు, వాంకుడోత్ సరియా, బూరుగు హను మంతు లు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణం కోసం రూ. 20 లక్షలు కేటాయింపు



**ఇల్లందు, ఏప్రిల్ 15, ప్రజాజ్యోతి :** మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులో స్మశాన వాటిక అలుగు వాగు బ్రిడ్జి కోసం నిధులు మంజూరు చేయాలని మంగళవారం ఎంపి (రాజ్యసభ) వద్దిరాజు రవిచంద్రకు మాజీ కౌన్సిలర్ కటకం పద్మావతి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎంపి బ్రిడ్జి నిర్మాణం కోసం తన ఎంపి నిధుల నుంచి రూ. 20 లక్షలు కేటాయించడం జరుగుతుందని ప్రకటించారు. ఇల్లెందుల పాడు చెరువు అలుగు వాగు పై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల మాజీ కౌన్సిలర్ కటకం పద్మావతి ఎంపి వద్దిరాజు రవిచంద్రకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రూ.20 లక్షల భీమా చెక్కు అందజేత



**బూర్గంపహాడ్,ఏప్రిల్ 15, ప్రజా జ్యోతి :** ఏపీ రాష్ట్రంలోని కుకునూరు మండలం పెదరావిగూడెం గ్రామానికి చెందిన నడిపింటి సరిత ఇటీవల మరణించడంతో బూర్గంపహాడ్ ఎస్బిఐ బ్యాంక్ లో ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ (ప్రమాద భీమా) కింద రూ.20 లక్షలు మంజూరైంది. ఈ మేరకు స్థానిక ఎస్బిఐ బ్యాంకులో మేనేజర్ కె.ప్రద్యుమ్న, ఫీల్డ్ ఆఫీసర్ విహెచ్.మురళీధరరావు, బ్యాంక్ సిబ్బంది చేతుల మీదుగా రూ.20 లక్షల ప్రమాద భీమా చెక్కును నామినీగా ఉన్న మృతురాలి భర్త నడిపింటి వినోద్ కుమార్ కు మంగళవారం అందజేశారు.బ్యాంకు మేనేజర్ కె. ప్రద్యుమ్న మాట్లాడుతూ కుటుంబ సభ్యుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ఆరోగ్య, జీవిత భీమా చేయించుకోవాలని సూచించారు.